క్లుప్తంగా

ఆర్థికసాయం



నర్మెట: మండలకేంద్రానికి చెందిన ముక్కెర బాలరాజు (38) ఉరేసుకుని ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా పూర్వ విద్యార్థులైన స్నేహితులు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 60 వేల సాయం అందించి స్నేహబంధాన్ని చాటుకున్నారు. పరామర్శించిన వారిలో ముక్కెర రాజేష్, ప్రజ్ఞాపురం రాజేష్, ఆంజనేయులు, ప్రవీణ్, పులి నరేష్, కాసాని ఆంజనేయులు, బిజ్జ గోవర్దన్, కూకట్ల రవి, కూరపాటి శ్రీనివాస్, మడిపెద్ది శ్రీను, సల్లా సందీప్, గోపగోని నర్సింహులు, సంగి రాజు, గాలి రామకృష్ణ పాల్గొన్నారు.

పల్లగుట్టలో..



చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన ఇసురం లచ్చమ్మ (80) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న చిల్పూరుగుట్ట ఆలయ శాశ్వత అభివృద్ధి దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి రూ. 10 వేల సాయం అందజేశారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, చిర్ర వెంకటేశ్వర్లు, రత్నాకర్‌రెడ్డి, డాక్టర్ సుధాకర్, వెంకట్‌రెడ్డి, జీడి ఆనందం, దార రాజు, జీడి జాన్, రమేష్, అశోక్‌పాల్, సంజీవ, చొక్కయ్య ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం



తరిగొప్పుల: మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన యూనిక్యూ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ వెంకటరమణ, ఎస్సై అయ్యాల శ్వేత శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మంచినీళ్ల రాకేష్, ఉపాధ్యక్షుడు కర్ణాకర్, మాజీ సర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్, జొన్నగోని కిష్టయ్య, గోరంతల వీరన్న, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

జనగామ రూరల్: రాష్ట్రంలో మత్స్యకారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని మత్స్యకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో వడపల్లి రాజు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారులకు రుణాలు అందించాలని, 6 గ్యారంటీల్లో మత్స్యకార్మికులను ప్రతీ పథకాన్ని అందజేయాలని కోరారు. నాయకులు దండు కుమార్, కిషన్, వెంకటేష్, గణేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి జేఎల్ ఉద్యోగాలు






జహింగీరా చారి, భాస్కర్

లింగాలఘణపురం: మండలంలోని క్లాం గ్రామానికి చెందిన కాసోజు జహింగీరాచారి, చీటకోడూరు భాస్కర్‌కు గురుకుల పాఠశాలలో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలు సాధించారు. జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదివి ఎట్టకేలకు ఉద్యోగాలు సాధించారు. అందులో జహింగీరాచారి ఇంగ్లిష్, చీటకోడూరు భాస్కర్ కెమిస్ట్రీలో జూనియర్ లెర్చరర్లుగా ఎంపికయ్యారు. జహింగీరాచారి 2006లో పీజీ, 2010లో బీఈడీ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగం కోసం పోటీపడ్డారు. రెండుసార్లు ఫలితం లేకపోయిన మూడోసారి 43 ఏళ్ల వయసులో ఉద్యోగం సాధించారు. కార్పెంటర్‌గా, వాస్తుశాస్త్రం చెబుతూ కుటుంబాన్ని పోషించుకుంటూ జిల్లా గ్రంథాలయంలో రాత్రింభవళ్లు కష్టపడి చదివి ఉద్యోగం పొందారు. టీజీటీ, పీజీటీ ఉద్యోగాలకు కూడా పరీక్షలు రాశారు. ఇంకా ఫలితాలు రాలేదు. ముందుగా వచ్చిన జేఎల్ ఫలితాల్లో విజయం సాధించారు. అదేవిధంగా చీటకోడూరు భాస్కర్ చిన్నతనంలో తండ్రి చనిపోయినప్పటికి కష్టపడి ఉన్నత చదువులు చదివి వచ్చిన ఫెలోషిప్‌తో జీవనోపాధి పొందుతూ ఉద్యోగం సాధించాడు. ఒకే గ్రామంలో ఇద్దరు జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలు సాధించి ఆ గ్రామ యువతకు స్ఫూర్తిగా నిలిచిన వీరికి పలువురు అభినందనలు తెలిపారు.

కాల్వకు మరమ్మతు చేపట్టాలి



చిల్పూరు: మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలోని పెద్ద చెరువులోకి దేవాదుల పైప్‌లైన్ ద్వారా నీరు నింపేందుకు కాల్వకు మరుమ్మతు పనులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇందిరకు వినతి పత్రం అందజేశారు.

ఎన్నికలతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ



జనగామ రూరల్: ఏబీవీ డిగ్రీ కళాశాలలో..



రఘునాథపల్లి: నిడిగొండలో..



నర్మెట: మాక్‌పోలింగ్ నిర్వహిస్తున్న విద్యార్థులు



లింగాలఘణపురం: ఓటు వేస్తున్న విద్యార్థిని



తరిగొప్పుల: ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థులు

నర్మెట: ఎన్నికలతోనే ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టి.శరత్ కుమార్ అన్నారు. స్థానిక పాఠశాలలో శుక్రవారం మాక్‌పోలింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, దేశ అభివృద్ధి, భవిష్యత్ మనం వేసే ఓటు పైనే ఆధారపడి ఉందని వివరించారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఓటు ప్రాధాన్యత ప్రక్రియను వివరించడంతోపాటు ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడమే లక్ష్యమని తెలిపారు. ఆ దిశగా అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగానే సీఈఓ ఆధ్వర్యంలో ఎస్వీఈ ఈపీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ అధికారులుగా, సిబ్బందిగా, ఏజంట్లుగా , ఓటర్లుగా విద్యార్థులు వివిధ బాధ్యతలు నిర్వర్తించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వేముల సదానందం, ఉపాధ్యాయులు కె. శ్రీశైలం, యు. సుజాత, డి. రాగమంజరి , యాకస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాలల్లో విద్యార్థులు మాక్ పోలింగ్‌ను నిర్వహించారు. పట్టణంలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించగా మండలంలోని గానుగుపహాడ్, పట్టణంలోని ధర్మకంచ పాఠశాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అసెంబ్లీ ఎన్నికలను తలపించేలా పోలింగ్ ప్రక్రియను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మాక్ పోలింగ్

లింగాలఘణపురం: మండలంలోని వనపర్తి ఉన్నత పాఠశాలలో కేంద్ర ఎన్నికల సంఘం సూచన మేరకు శుక్రవారం విద్యార్థులతో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఇందులో పదో తరగతి విద్యార్థిని ప్రియాంక (తాళం), శ్రీజ (లాంతరు), రిషిత (గంట) గుర్తులతోముగ్గురు విద్యార్థులను పోటీలో నిలిపి ఎన్నికల నిర్వహించారు. ప్రిసైడింగ్ అధికారిగా మానస, పోలింగ్ అధికారులుగా రమ్య, వైష్ణవి, భావన వ్యవహరించి విద్యార్థులతో ఓటింగ్ జరిపించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ హెడ్మాస్టర్ నర్సింహులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తమ తల్లిదండ్రులకు ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయించేలా అవగాహన కల్పించాలని సూచించారు.

నిడిగొండ జెడ్పీ పాఠశాలలో..

రఘునాథపల్లి: ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మండలంలోని నిడిగొండ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల్లో ముగ్గురు విద్యార్థులు పోటీ చేయగా 54 ఓట్లతో కందాల ఐశ్వర్య గెలుపొందింది. 15 ఓట్లతో గొల్లూరి స్వాతి రెండో స్థానంలో బొట్ల కరుణాకర్‌కు 12 ఓట్లు వచ్చాయి. ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా హెచ్ఎం అనంద్ కుమార్, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు ఉమామహేశ్వరి వ్యవహరించారు. హెచ్ఎం ఆనందర్‌కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ మేడస్వామి, ఉపాధ్యాయులు పుల్లారెడ్డి, శ్యాంసుందర్‌రావు, అరుణ్, సౌభాగ్యలక్ష్మి, సావిత్రి, జ్యోతిర్మయి పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ బాలబాలికల పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వాహణ, పోలింగ్, ఈవీఎం ఓటింగ్ విధానం, ఓట్ల లెక్కింపుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫిబ్రవరి 26వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభించి ఎన్నికలు నిర్వహించారు. పోటీలో నిలిచిన నలుగురికి గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులంతా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు జోసఫ్ బేబి, నర్సయ్య, యాదగిరి, శ్రీనివాస్, రజిని, నీరజ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



జనగామ: పట్టణ కేంద్రానికి చెందిన నూక విమల చిన్న ప్రేగు క్యాన్సర్‌తో బాధపడుతోంది. ఇట్టి విషయాన్ని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రూ.2.10 లక్షల ఎల్‌ఓసీని శుక్రవారం అందించారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో ఆపరేషన్ కోసం ఎల్‌ఓసీని బాధితురాలు సోదరుడు నూక అమరనాథ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నర్మెట: మండలంలోని అమ్మాపురంలో 220 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ నర్సింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఉచిత శిక్షణ

చిల్పూరు: హనుమకొండ నయీంనగర్‌లోని సాయి అకాడమీలో పేద విద్యార్థులకు ఎంసెట్, జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్‌లో షార్ట్ టర్మ్ ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పోలు వెంకట్ తెలిపారు. మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామంలో శుక్రవారం ఆయన మాట్లాడారు.

కేటీఆర్ బృందానికి ఘనస్వాగతం



జనగామ నెల్లుట్ల వద్ద కరచాలనం చేస్తున్న కేటీఆర్, పక్కన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



చిల్పూరు: చిన్నపెండ్యాల వద్ద స్వాగతం పలుకుతున్న నాయకులు



రఘునాథపల్లి: స్వాగతం పలుకుతున్న నాయకులు

జనగామ: కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలను ప్రజలకు వివరించేందుకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఆధ్వర్యంలో హైదరాబాద్ తెలంగాణ భవన్ నుంచి తలపెట్టిన బీఆర్ఎస్ ర్యాలీకి ఉమ్మడి జిల్లా ముఖ ద్వారం, జనగామ మండ లం పెంబర్తి కాకతీయ కళాతోరణం వద్ద శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పెంబర్తిలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నెల్లుట్ల బైపాస్ వద్ద ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందించారు. కేటీఆర్ బస్సుదిగి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అభివాదం తెలిపారు.

ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: చలో మేడిగడ్డ కార్యక్రమంలో భాగంగా మేడిగడ్డ సందర్శనకు వెళ్తున్న కేటీఆర్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్నగుప్తా ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌లో శుక్రవారం ఘన స్వాగతం పలికారు. నాయకులు సీహెచ్.నరేందర్‌రెడ్డి, ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, కె.మనోజ్‌రెడ్డి, బూర్ల శంకర్, పోగుల సారంగపాణి తదితరులు ఉన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: మేడిగడ్డకు వెళ్తున్న కేటీఆర్‌కు రఘునాథపల్లిలో ఆ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. జెడ్పీటీసీ బొల్లం అజయ్, నాయకులు మారుజోడు రాంబాబు, కుమార్‌గౌడ్, వారాల రమేష్, నామాల బుచ్చయ్య, మల్కపురం లక్ష్మయ్య, గొరిగె రవి, తూముకుంట్ల సురేందర్‌రెడ్డి, హుస్సేన్ నాయక్, మడికంటి మధు, అరూరి శ్రీనివాస్, ప్రకాశ్‌రెడ్డి, హరీష్ ఉన్నారు.

చిన్నపెండ్యాల వద్ద..

చిల్పూరు: మేడిగడ్డకు బయలు దేరిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మండలంలోని చిన్నపెండ్యాల, నష్కల్, వంగాలపల్లి గ్రామాల బస్‌స్టేజీ వద్ద బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు.

‘ధరణి’ సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం..



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న కలెక్టర్

స్టేషన్‌ఘన్‌పూర్: ధరణిలో పెండింగ్‌లో ఉన్న రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా అన్నారు. ఘన్‌పూర్ తహసీల్ కార్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ధరణి విషయాలు, ఫారం–6, ఫారం –8 దరఖాస్తులు తదితర అంశాలపై తహసీల్దార్‌తో మాట్లాడారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 1 నుంచి 9వ తేదీ వరకు ధరణిలో రైతుల భూములకు సంబంధించిన పెండింగ్ సమస్యల్ని పూర్తిస్థాయిలో పరిష్కారం చేయుటకు ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నామని, అందులో భాగంగానే పనులను స్వయంగా పరిశీలించేందుకు ఘన్‌పూర్ తహసీల్ కార్యాలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ విజయ్‌కుమార్, ఆర్ఐలు అర్జున్, రవీందర్ తదితరులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

తరిగొప్పుల: మండల వ్యాప్తంగా నిర్వహించే ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కిష్టయ్య సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులను ఆయన సిబ్బందితో కలసి పరిశీలించారు. మండల పరిధిలో 8 రెవెన్యూ గ్రామాలకు గానూ తహసీల్దార్, గిర్దావర్, సీనియర్ అసిస్టెంట్ నేతృత్వంలో 3 బృందాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారికి కేటాయించిన గ్రామాల్లో ఈనెల 9వ తేదీ వరకు సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గిర్దావర్ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, సిబ్బంది నవీన్‌కుమార్, మంజుల, సత్యనారాయణ, సర్వేయర్ శ్రీనివాస్, ధరణి ఆపరేటర్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధరణి భూ సమస్యలను పరిష్కరించాలి

బచ్చన్నపేట: మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో ధరణిలో ఉన్న పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్‌లో పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, రెవెన్యూ సిబ్బందితో సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూసమస్యల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గ్రామాల్లో పెండింగ్‌లోని భూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఎంఆర్ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా నుంచి పేదలతో తహసీల్ వరకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ విశాలాక్షికి అందజేశారు. జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్, నాయకులు రామగళ్ల అశోక్, బలరాం, వెంకటమ్మ, పర్వతం నర్సింహులు, రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

కొడకండ్ల: బంజారాల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం పాలకుర్తి మండలకేంద్రంలో వేడుకలను నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్‌లు తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సేవాలాల్ జయంతి వేడుకలు ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా పాలకుర్తిలో జరిగే వేడుకలకు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. మండలంలోని తండాల నుంచి గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

దేవరుప్పుల: పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో నేడు ఉదయం 10 గంటలకు తలపెట్టిన సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ భోగ్ బండార్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని టీపీసీసీ సభ్యులు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణనాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడారు.

నేడు భూమిపూజ

దేవరుప్పుల: మండలంలోని రామచంద్రాపురం, చౌడూరు, రంబోజీగూడెంలో నేడు(శనివారం) మధ్యాహ్నం 3 గంటలకు గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనుల భూమిపూజకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ పార్టీ శ్రేణులు హాజరు కావాలని కోరారు.

బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యం



రఘునాథపల్లి: మాట్లాడుతున్న మాజీ మంత్రి విజయరామారావు

రఘునాథపల్లి: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో సుస్థిర పాలన అందిస్తుందని బీజేపీ నేత, మాజీ మంత్రి గుండె విజయరామారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోకి చేరుకున్న విజయ సంకల్పయాత్రకు బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు.

ఈటలకు ఘన సత్కారం

విజయసంకల్ప యాత్రలో భాగంగా మండల కేంద్రానికి వచ్చిన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. నాయకులు వల్లాల ఉపేందర్, మంద వెంకటేశంయాదవ్, వల్లాల వెంకటేష్, కావటి ముత్యాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తరలి వెళ్లిన కాషాయ దండు

నర్మెట: ఔర్ ఏక్‌బార్ మోదీ సర్కార్ కలిసి నడుద్దాం ..బీజేపీని గెలిపిద్దాం.. దేశ ప్రగతి బీజేపీతోనే సాధ్యమని పార్టీ మండలశాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. విజయసంకల్ప యాత్ర సందర్భంగా కొమురవెల్లి నుంచి చేర్యాల, బచ్చన్నపేట, జనగామకు యాత్ర చేరుకుంటున్న సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి మండలం నుంచి బైక్‌ర్యాలీని శుక్రవారం ప్రారంభించిన ఆయన మాట్లాడారు. నాయకులు సాక్కం అనిల్ కుమార్, కొన్నె రాజు, బిచ్చాల కొంరెల్లి, షాతెల్లి రాజు పాల్గొన్నారు.


బచ్చన్నపేట: బీజేపీ నాయకులు చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ పూజలను నిర్వహించి చేర్యాల పట్టణం మీదుగా బచ్చన్నపేటకు చేరుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వగతం పలికి మాజీ ఎంపీని శాలువాలతో సన్మానించారు. మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి, నాయకులు సద్ది సోమిరెడ్డి, దొంతుల చెంద్ర మౌళి, గీస సందీప్, పెండెం నాగేష్, కూర్నెల్ల వెంకట్ రెడ్డి, రాంబాబు, గద్ద రాజు, మహేష్ పాల్గొన్నారు.

జనగామ రూరల్: పట్టణంలో నిర్వహించిన విజయ సంకల్పయాత్రకు మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ ఆధ్వర్యంలో నాయకులు బైక్‌లపై ర్యాలీగా వెళ్లారు.

పాఠశాలల్లో స్వయంపాలన



బచ్చన్నపేట: స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులు



జఫర్‌గఢ్: హిమ్మత్‌నగర్ పాఠశాలలో..

బచ్చన్నపేట/జఫర్‌గఢ్: బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై విద్యాబోధన చేశారు. డీఈఓగా బి. శ్రీకర్, ఎంఈఓగా కె.అనీష్‌చారి, హెచ్ఎంగా జి.సంకీర్తన, టీచర్లుగా సృజన, సిరి, వర్షిత, అశ్వత్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవరావు, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే జఫర్‌గఢ్ మండలంలోని హిమ్మత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన స్వయంపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా శవనబోయిన వరుణ్‌తేజ్, ఉపాధ్యాయులుగా తరాల లాస్య, తేజస్విని, వైనిక, సృజన, మణికంఠ, గౌతం కృష్ణతో పాటు తదితరులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, రాజేంద్రం, సిహెచ్ రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం



పాలకుర్తి టౌన్: సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



బచ్చన్నపేట: పనులు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ

పాలకుర్తి టౌన్: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లంపల్లి, వావిలాల, దర్దపల్లి, పాలకుర్తి గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రటరీ బొబ్బల రమణారెడ్డి, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని బచ్చన్నపేట ఎంపీటీసీ–2 అల్వాల రాధ అన్నారు. మండల కేంద్రంలోని అంజయ్య నగర్‌లో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సహకారంతో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నిధులు రూ. 5 లక్షలతో నిర్మిస్తున్న అండర్ డ్రైయినేజీ పనులను ఆమె శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఘురామకృష్ణ, నాయకులు మాసపేట రవీందర్‌రెడ్డి, నల్లగోని బాలకిషన్ గౌడ్, అల్వాల ఎల్లయ్య, మేకల రాజు, జంగిడి విద్యానాథ్, తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో వర్గీకరణ సాధిస్తాం



జనగామ రూరల్: అమరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



నర్మెటలో..



జఫర్‌గఢ్‌లో..

నర్మెట/జనగామ రూరల్/జఫర్‌గఢ్/చిల్పూరు/రఘునాథపల్లి/బచ్చన్నపేట: ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగల సంస్మరణ దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణే తమ లక్ష్యమని, మూడు దశాబ్దాల పోరును వృథాగా పోనివ్వమని , అమరుల ఆశయ స్ఫూర్తితో వర్గీకరణ సాధిస్తామని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రాగళ్ల ఉపేందర్, జిల్లా కార్యదర్శి బొట్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కొంపెల్లి అంబేడ్కర్, అరూరి శ్రీనివాస్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్‌మాదిగ, చింత ఎల్లస్వామి మాదిగ, అల్వాల నర్సింగారావు, పడమటింటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.